**Assembles Of The Living Elohim, India Presents..................**

**SATYAMUNAKAI PORATAM** REGD. NO. 67970/97 **REGD. MONTHLY NEWSPAPER**

# సత్యమునకై పోరాటం

Editor & Publisher : **Bro. Isaac E. Kusuma,**
**MALIKIPURAM - 533 253**
**E.G.Dt. (A.P.) India**
E-mail : aotleindia@rediffmail.com
Phone : 08862-227613
Cell : 98493-85038

**Postal Regd. No. H/APM/01** Valid upto December 2005
Posted on 30th of Every Month
Annual Subscription Rs.50/-

To
Bro./Sis,

VOLUME : 5 December Spl Edition 2005 Pages :2

# డిశెంబర్ 25న ఎవరు పుట్టారో మీకు తెలుసా?

డిశెంబర్ నెల వస్తుండగానే మనకు తరచుగా వినిపించే మాట క్రిస్టమస్. "మాస్సెక్రిస్ట్" అను రెండు లాటిన్ పదముల నుండి క్రిస్టమస్ అనే మాట వచ్చింది. **క్రిస్టమస్** అనగా క్రిస్టోస్ మాస్ అంటే **"సూర్య దేవుని పండుగ"** అని అర్థం, ఈ తప్పుడు పండుగను క్రీ॥శ॥ 354 లో లైబేరియన్ అనునతడు డిశంబర్ 25న క్రీస్తు జన్మదినంగా ఆచరించాలని సంఘాలకు ఆదేశించాడు. **అపొస్తలులు ఎవరూ దీనిని ఆచరించలేదు. మెస్సీయ ఇలా ఆచరించమని బైబిలులో ఎక్కడా ఆజ్ఞాపించలేదు. ఎన్సైక్లోపీడియాలన్ని యిది క్రైస్తవుల/యూదుల పండుగ కాదని ఖండిస్తున్నవి.**

నిమ్రోదు తన తల్లియైన సెమిరామిస్‌తో అక్రమసంబంధం వలన అతని మరణానంతరము తమ్మూజు అను బిడ్డను కనినది. ఈ సెమిరామిస్ (ఆకాశపురాణి) నిమ్రోదు మరణానంతరము ఆత్మరూపిగా సంచరించుచున్నాడనియు, చనిపోయి సూర్యునిలో ఐక్యమైపోయిన నిమ్రోదు తన గర్భంద్వారా తన ప్రజలను ఏలుటకు వచ్చుచున్నట్లుగాను, ఎండిపోయిన ఒక మొద్దు నుండి సతత హరిత వృక్షము **(ఇదే క్రిస్టమస్ చెట్టు)** మొలిచినట్లును ఆ పచ్చని చెట్టు క్రింద నున్న బాలునికి ప్రజలందరూ కానుకలు అర్పించుచుండుటయు, ఆ పచ్చని వృక్షమును ఆరాధన స్థలమందుంచిన యెడల నిమ్రోదు దీవెనలు ఉంచుననియూ కలగని ప్రజలకు బోధించినది. డిశెంబర్ 24 రాత్రి తమ్మూజు పుట్టగా డిశెంబర్ 25న అతనికి **T-MASS (Tammuz Mass)** తమ్మూజ్ మాస్ అను పేరుతో పండుగ జరుపమొదలిడిరి అంతకు ముందు ఇది యూలీ పండుగ. తరువాత ఇదే పండుగ **X-MASS** గాను, అటు తరువాత రోమన్ కథోలిక్ మత గురువులు ద్వారా **CHRIST MASS (XT - Mass)** గా అవతారమెత్తింది.

**"సిరి"** అనే ఒకామె ఇచ్చిన చరిత్ర సారాంశంలో "యూరఫ్ వాళ్ళు తమవైన ఆచారాలను, సాంప్రదాయాలను క్రైస్తవ్యంలో కలిపేసారు. విగ్రహారాధికులైన/అన్యులైన సూర్య దేవుని పండుగను యేసు పుట్టికకు మెలిపెట్టేసి ఆచరిస్తున్నారు."

**దీపాలు, కొవ్వొత్తులు :** ధీర్ సాంప్రదాయంలో ఇవి సూర్యునికి గుర్తు. క్రిస్మస్‌తాత 5 శతాబ్ధానికి చెందిన సన్యాసి నికోలాస్ డచ్ దేశస్తుడు. ఇతనికి పిల్లలంటే ఇష్టం. పేద పిల్లలకు బహుమతులు ఇచ్చేవాడు. ఈయనకు సెయింట్ నికోలాస్ అని పేరు. డచ్ బాషలో దీనిని సాంట్ నిక్లాస్ అని ఉచ్చరిస్తారు. అదే "శాంతాక్లాజ్" గా మారిపోయింది. **(గనుక క్రిస్మస్‌తాత బైబిల్‌కు సంబంధించినవాడు కాదు)**

**క్రిస్టమస్ ట్రీ :** ఇది జర్మనీలో పుట్టిన ఆచారం 8–9 శతాబ్ధాలలో సెయింట్ బొనిఫెస్ అనే క్రైస్తవ సన్యాసి ఫిర్ చెట్టుకొమ్మలతో **"క్రిస్టమస్ చెట్టు"** మొట్టమొదటిసారిగా తయారు చేసాడు. భూతప్రేతాలు రాకుండా పచ్చనిచెట్లతో అలంకరించుకొనే ఆచారం యూరఫ్‌లో వుంది. **(ఇది ఒక అన్యాచారం బైబిల్‌కు సంబంధించినది కాదు)**

**గ్రీటింగ్ కార్డు :** 1843లో జాన్ కాల్‌కట్ హోర్స్లే అనే ఇంగ్లీషు చిత్రకారుడు మొదటిసారిగా క్రిస్టమస్ కార్డు తయారు చేసాడు. ఆ సంవత్సరము వెయ్యి కార్డులు మాత్రమే అమ్ముడయ్యాయి. **(ఈ గ్రీటింగ్ కార్డు బైబిల్‌కు సంబంధించినది కాదు)**

**కారల్స్ :** యివి ప్రాచీన గ్రీకు నాట్యం కోరాలిస్‌లో నుండి పుట్టింది. ప్రెంచి వారు వేణు వాద్యాన్ని తీసేసి పాటను బోధించారు. అనే కీర్తనలు (కారల్స్) గా ప్రచరాంలోకి వచ్చాయి. **(ఇవి బైబిల్ సంబంధమైన పాటలు కావు)**

**నక్షత్రం :** కూడా అన్యాచారాలలో ఒకటి. ఇది సూర్యదేవుని జన్మదినం (వాటిలస్ ఇన్ విక్టీ) ఇది చరిత్ర చెపుతున్న సాక్ష్యం. **(ఇది జ్ఞానులు చూచిన నక్షత్రం కాదు. మత్తయి 2:2 లోని నక్షత్రం డిసెంబర్ నెలలో కనిపించలేదు)**

ఇక క్రైస్తవ బోధకుల అబద్ధాలంటారా? లూసీఫర్ గాడ్ని మించిపోయారు. అవి గ్రీటింగ్ కార్డులు కాదు వాక్యం తెలియకుండా చీట్ చేస్తున్న చీటింగ్ కార్డులు. క్రిస్టమస్ క్యాసెట్లు **'ఏమి తెచ్చావు క్రిస్మస్ తాతా?'** బైబిల్లో ఎక్కడున్నాడో ఈ తాతను కాస్త చూపించమని ఆ రచయితను అడగండి. క్రైస్తవ బోధకులు చర్చిల్లోను, క్యాసెట్లలోను, రేడియోల్లోను, టి.వి.ల్లోను, పత్రికల్లోను ఎలా మోసం చేస్తూ ప్రసంగాలు చేస్తున్నారో ప్రజలే తెల్సుకోవాలి. పాస్టర్స్ యూనియన్, పాస్టర్స్ అసోసియేషన్, యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ అంటూ దొంగల్లా క్రైస్తవ బోధకులు గుమికూడి లోలోపల ఐక్యత లేకపోయినా **"ఐక్య క్రిస్మస్"** కి మాత్రం వీరి ఐక్యత చూస్తుంటే మెస్సీయాను మ్రాను కెక్కించండి అని ఏకకంఠంతో కేకలు వేసిన వారి ఐక్యత వలె ఉంటుంది. వాక్య విషయంలో ఐక్యత లేకపోయినా గాని ఇలాంటి తప్పుడు పనులు చేయడాన్కి మాత్రం మంచి ఐక్యతే కలిగి ఉన్నారు ఈ క్రైస్తవ బోధకులు. వీళ్ళ ఐక్యత సత్యమును ఖూనీ చేయుటకే గాని సత్యమును ప్రచురపరచుటకు ఎంత మాత్రం కాదు. తప్పుడు ప్రచారానికి జనం ఎక్కువే ఉంటారు. (యిర్మియా 20:10).

మెస్సీయ 33 1/2 సం॥లు ఈ లోకంలో జీవించాడనీ, 3 1/2 సం॥లు సేవ చేసాడనీ చెపుతారు గదా? మరి డిశెంబర్ 25న పుడితే ఆయన మరణం వీరి బోధ ప్రకారం 6 నెలల తర్వాత అయిన జూన్ 25న వీరికి గుడ్‌ఫ్రైడే రావాలి గదా! మీ చరిత్రలో ఎప్పుడైనా వచ్చిందా? అక్కడా మోసమే అదీ మోసమే.

ఇక సంస్థలు నడిపేవాళ్ళు, బిషప్‌లు, రెవరెండ్లు, డాక్టర్లు, పాస్టర్లు, బోధలు వింటుంటే బలే హాస్యాస్పదంగా వుంటాయి. "గొఱ్ఱెల కాపరులు మంట కాచుకుంటున్నారట, అది చలికాలమట, పశువులశాలలో మరియమ్మ మెస్సీయను ప్రసవించిందట, మరి ఎక్కడ ఉన్నాయో? ఏ బైబిలులో చదివారో ఈ పచ్చి అబద్దాలు?

1. మంట కాచుకుంటున్నారా? **మంద(గొఱ్ఱెల)ను కాచుకుంటున్నారా? లూకా 2:8**
2. చలికాలమా? ఎక్కడుంది ఈ మాట బైబిల్లో? రిఫరెన్సు చూపించమనండి. **(అసలు చలికాలం, చలిమంట మార్కు 14:67, లూకా 22:55, యోహాను 18:18 లో ఉంది. అది 6 నెలలు తరువాతైన నీసాను మాసం.**
**(మార్చి – ఏప్రిల్) నెలల మధ్యలో వస్తుంది).**
3. పశువుల శాలలో మరియమ్మ మెస్సీయాను ప్రసవించిందా? **లూకా 2:6,7 లో అలాగే వ్రాసివుందా?**

**అయితే మరి మెస్సీయ ఎప్పుడు పుట్టాడు అంటారా! చాలా సింపుల్.**

పస్కా పశువునకు సాదృశ్యమైన మెస్సీయ బైబిలు మొదటినెలయైన నీసాను/అబీబు 14వ తేదీన చనిపోయాడు. ఇక్కడ నుండి 6 నెలలు క్రిందికి వెళ్ళితే అదే ఆయన జననం. **అది బైబిలు నెలల ప్రకారం ఏతనీమనే ఏడవ నెల 15వ తేదీ పౌర్ణమి. అదే పర్ణశాలల పండుగ మొదటిదినం. ఆ రోజే మెస్సీయ జన్మదినం.**

| | | |
|---|---|---|
| 1వ నెల నీసాను/అబీబు | ఎస్తేరు 3:7 | 14 మరణం |
| 2వ నెల జీఫ్ | 1రాజులు 6:1 | |
| 3వ నెల సీవాను | ఎస్తేరు 8:9 | |
| 4వ నెల తమ్మూజు | జెకర్యా 8:19 | 6 నెలల గ్యాప్ |
| 5వ నెల అవ్ | యిర్మియా 52:12 | |
| 6వ నెల ఏలూలు | నెహెమ్యా 6:15 | |
| 7వ నెల ఏతనీము | 1రాజులు 8:2 | 15 జననము |

**ఏతనీమనే ఏడవమాసం మనకు సెప్టెంబర్ – అక్టోబర్ నెలలో వస్తుంది.**
ఎపుడూ డిశెంబర్‌లో రాదు. గనుక డిశెంబర్ నెలలో మెస్సీయ జన్మించలేదు.

**గనుక అబద్ధ బోధకుల క్రిస్టమస్ పండుగ నుండి బయటకు రండి.**
**వారి పాపంలో పాలిభాగస్తులు కాకండి. వాక్యమును పరిశీలించండి.**
**ఈ క్రిస్మస్ పండుగకు మిమ్ములను పిలుచు బోధకులను నిలదీసి అడగండి.**
**"సమస్తమును పరీక్షించి మేలైనదానిని చేపట్టుడి" (1థెస్స 5:22)**

# ఈ క్రొత్త సంవత్సరము ఎవరిది? ఎవరు ప్రవేశపెట్టారు?

ఈ లోకాధికారి సాతాను వాడు సర్వలోకమును మోసపుచ్చుచున్న మోసగాడు ప్రకటన 12:9. ఏర్పాటు చేయబడిన విశ్వాసులను సహితం మోసంచెయ్యగలుగుతున్నాంటే ఆశ్చర్యపడనవసరంలేదు. వాడు వేషం ధరించి బిషప్‌గా, పాస్టర్‌గా, రెవరెండ్‌గా, అపోస్తలునిగా, ప్రవక్తగా, అబ్బో బైబిలు బోధకునిలా బైబిల్‌చేతపట్టి ప్రజల్ని మోసం చేసేస్తున్నాడు. వాడొక పెద్ద డూప్లికేట్ బోధకుడు. సంస్థలను నడిపిస్తున్న అధిపతి. కూలిబోధకులకు జీతాలిచ్చి సంస్థల్లో పోషిస్తున్న సంస్థానాధిపతి. ఈ డినామినేషన్లు అన్నింటికీ వాడే శిరస్సు. వీడు బిషప్‌గా, రెవరెండ్‌గా, సూపర్‌వైజర్‌గా అనేక సంఘాలను నాశనాన్కి నడిపిస్తున్న బైబిల్ బోధకుడు. వీడి బోధ అంతా బైబిల్‌కి వ్యతిరేకమే. బైబిల్ పట్టుకున్న తండోపతండ జనమూహములను వాడి కుయుక్తి, కుట్ర ఆలోచనలతో దారితప్పించివేస్తున్నాడు. **బైబిల్లో పరమతండ్రి యిచ్చిన క్యాలెండరు ఉంది. దానికి డూప్లికేట్ క్యాలెండర్ : జనవరి, ఫిబ్రవరి, మార్చి. ఏప్రిల్, మే, జూన్, జూలై, ఆగష్టు, సెప్టెంబర్, అక్టోబరు, నవంబర్, డిశెంబర్.** ఈ సాతాను డూప్లికేట్ క్యాలెండర్ ద్వారా అసలు క్యాలెండర్‌ని ప్రజలకు అందనివ్వకుండా చేసేస్తున్నాడు. దానికి బైబిల్ పట్టుకొని బోధలు చేస్తున్న ఈ దొంగ బోధకులంతా దాసోహం చేస్తున్నారు. జనవరి క్రొత్త సంవత్సరము అని గాని, సంవత్సరానికి మొదటినెల జనవరి అని గాని బోధించే బోధకులందరూ సాతాను ఉచ్చులో ఉన్నవారే. చూడండి బైబిల్లో ఉన్న క్యాలెండర్.

| **బైబిల్ నెలలు** | **దినములు** | **రిఫరెన్స్** | **సాతాను క్యాలెండర్** |
|---|---|---|---|
| 1వ నెల నీసాను/అబీబు | 30 దినములు | ఎస్తేరు 3:7 | మార్చి – ఏప్రిల్ |
| 2వ నెల జీఫ్/ఇయ్యార్ | 29 దినములు | 1రాజు. 6:1 | ఏప్రిల్ – మే |
| 3వ నెల సీవాను | 30 దినములు | ఎస్తేరు 8:9 | మే – జూన్ |
| 4వ నెల తమ్మూజు | 29 దినములు | జెకర్యా 8:19 | జూన్ – జూలై |
| 5వ నెల అవ్ | 30 దినములు | యిర్మి. 52:12 | జూలై – ఆగష్టు |
| 6వ నెల ఏలూలు | 29 దినములు | నెహె. 6:15 | ఆగష్టు – సెప్టెంబర్ |
| 7వ నెల ఏతనీము/టిష్రీ | 30 దినములు | 1రాజు 8:2 | సెప్టెంబర్ – అక్టోబర్ |
| 8వ నెల బూలు/మార్హెసెవాన్ | 29 దినములు | 1రాజు 6:38 | అక్టోబర్ – నవంబర్ |
| 9వ నెల కిస్లేవు | 30 దినములు | జెకర్యా 7:1 | నవంబర్ – డిశెంబర్ |
| 10వ నెల టెబెత్ | 29 దినములు | ఎస్తేరు 2:16 | డిశెంబర్ – జనవరి |
| 11వ నెల శెబాటు | 30 దినములు | జెకర్యా 1:7 | జనవరి – ఫిబ్రవరి |
| 12వ నెల ఆదారు | 29 దినములు | ఎస్తేరు 3:13 | ఫిబ్రవరి – మార్చి |

బైబిల్లో చెప్పబడిన మొదటినెల రిఫరెన్సులు :

- నీ ఎలోహీం అయిన యావె యొక్క కన్నులు సంవత్సరాది (నీసాను/అబీలు 1 నుండి) మొదలుకొని సంవత్సరాంతము (ఆదారు 29 వరకు) ఎల్లప్పుడు దాని మీద ఉండును......................................ద్వితీయోప. 11:12.
- సంవత్సరమును దయాకిరీటము ధరింపజేసియున్నావు.........కీర్తనలు 65:11.
- నెలలో ఈ నెల మీకు మొదటిది ఇది మీ సంవత్సరమునకు మొదటినెల. ..............................................................................నిర్గమ 12:2.
- నీసాను మాసమున (జనవరి కాదు) అనగా ప్రథమ మాసమున......ఎస్తేరు 3:7.
- అబీబును నెలను ఆచరించి నీ ఎలోహీం అయిన యావెకు పస్కా పండుగ జరిగింపవలెను..................................................ద్వితీయో. 16:1.

ప్రియ సహోదరుడా, సహోదరీ!

లేఖనముల పరంగా ప్రపంచానికి సూర్యుడు ఒక్కడే, చంద్రుడు ఒక్కడే, వాటి వలననే సూచనలు, కాలములు, దినములు, వారములు, నెలలు, సంవత్సరములు లెక్కించబడుచున్నవి. ఆదికాండం 1:14–18.

నెలపొడుపు **(New Moon)** ద్వారా నెల ఆరంభమగుచున్నది. (సంఖ్యా 10:10 + 28:11) సూర్యాస్తమయమునుండి సూర్యాస్తమయము వరకు ఒక దినము అంటే 24 గంటలు. (ఆది 1:5 + లేవీయ 23:32 + నెహెమ్యా 13:19) వారమునకు ఏడు దినములు, (ఆది 1:5, 8,13, 19, 23,31 + 2:2) నెలకు 30,29 దినములు, సంవత్సరమునకు 12 నెలలు, (1 దినవృ. 27:2,4,5,7,8,9,10,11,12,13,14,15) దినమునకు 24 గంటలు, (యోహాను 11:9) ఇది బైబిలు చెప్పుతున్న నగ్న సత్యము. పాపం ఈ దొంగ బోధకులు చాలా తేలికగా చెప్పేస్తున్నట్లు "జనవరి" అంటే సంవత్సరాది కాదు. సంవత్సరాది అంటే నీసాను/అబీబును: సంవత్సరాంతము అంటే ఆదారును సూచిస్తుంది. సాతానుగాడు సూపర్ డూప్లికేట్. గనుక వాడి బోధకులు చేసేది అంతా అదేపని (2 కొరింథి 11:14).

ఉదాహరణకి ఒక్క విషయం : 1 రాజులు 12:32 ఇక్కడ సాతానుగాడి మిషనరీ/సంస్థానాధిపతి రెండు ఆలయాలు కట్టించి కూలిబోధకులను ఏర్పరచి లేవీయులైన అసలు బోధకులు 7వ నెల 15వ దినమును పర్ణశాలల పండుగ బైబిలు ప్రకారముగా ఆచరించుచున్నట్లుగా ఈ దొంగ మిషనరీ 8వ నెల 15వ దినమును ఆచరించుచున్నాడు. చూసారా! వీడి డూప్లికేట్ పండుగ తేదీ? అసలు పండుగ 7వ నెల 15వ దినమయితే, వీడిది 8వ నెల 15వ తేదీ. అలాదారి తప్పించాడు ఆనాటి ఇశ్రాయేలీయులను. ఈనాడు ఈ క్రైస్తవ బోధకులందరూ ఇదే పని చేస్తున్నారు. సంస్థలన్నీ ఇంతే. వీళ్ళ పండుగదినాలకు బైబిలు ఆదారాలు లేవు. ఉంటే చూపించమనండి. డిశెంబర్ 25న మెస్సీయ జన్మించలేదు. అది వీళ్ళ దొంగబోధ.

**పాఠకులైన మిమ్ములను ఒక ప్రశ్న అడగనివ్వండి :** నేను మార్చి 17 శనివారం పుట్టాను. నా పుట్టిన రోజు ప్రతీ సం॥ శనివారమే వస్తుందా? మరి మెస్సీయ శుక్రవారం చనిపోయాడని అబద్ధాలు బోధిస్తున్న ఈ అబద్ధబోధకుల అందరికీ ఆయన మరణ దినం ప్రతీ సం॥ము శుక్రవారమే ఎలా వస్తుందో కొంచెం వివరించి చెప్పమనండి. చదువుకున్న వారికి జ్ఞానం లేదా? చదువులేనివాడికి దీనిని వివరించి చెప్పలేడా? **D.D.,** లు **M.D.,** లు, **B.D. లు చదివిన బుద్ధిలేని రెవరెండ్లకు బుర్ర ఎక్కడుంది?** మెస్సీయ పస్కా పశువుగా మొదటి నెల అంటే నీసాను లేక అబీబు 14వ తేదీన చనిపోయాడు. అబీబు 14 ప్రతీ సం॥ము శుక్రవారమే ఎలా వస్తుంది? తేదీ బైబిలు చెప్తుండగా, సాతానుగాడి దొంగ బోధయైన వారమునకు ప్రాముఖ్యత ఏమిటి? **లోకమంతా మోసపోలేదా? గుడ్‌ఫ్రైడే – ఈస్టర్ సన్‌డే మోసం కాదా? ఆలోచించండి.**

బైబిలు పండుగలు తెలియవు గాని బైబిల్ బోధకుడు, క్రొత్తనిబంధనకీ – పాతనిబంధనకీ తేడా తెలియనవాడు పాస్టర్, సోదె చెప్పే సోదెగాళ్ళు సూపర్‌వైజర్లు, అబద్ధాలు, మాయ, మోసం చేసే వాళ్ళు సంస్థానాధిపతులు, వీరంతా అయ్యగార్లు, అమ్మగార్లు. **నేను 20 సం॥రాల నుండి వెతుకుతున్నాను ఎవడైనా సత్యం చెప్పే బోధకుడు ఉన్నాడా అని? నాకు ఇంతవరకు ఎవడూ కనిపించలేదు.** అడిగితే చెప్పరు నిజం చెప్పితే నమ్మరు. సాయంత్రం 6 గం॥ల నుండి మరుసటి సాయంత్రం 6 గం॥లకు ఒక రోజని బైబిలు చెప్తుంటే, రాత్రి 12 గం॥ల నుండి రోజు ప్రారంభమట. ఈ అబద్ధాలు బైబిలు తెలిసిన మేమెలా నమ్మాలి? ఎలా నమ్మగలం? వాక్యానికి ఏదీ కలపకూడదు, తీయకూడదు అని చెప్తున్నారే? ఆ పని చేసేది వీరే గదా! పాతకాలంలో కొంతమంది తిండిబోతు బోధకులు ప్రజల్ని పాపలకు పురికొలిపే వారట. వాళ్ళు పాపం చేయడం వలన వీళ్ళకి మాంసం దొరికేదట. ఈనాడు పాస్టర్లు కూడా ఇలాగే ఉన్నారు. **"నా జనుల పాప పరిహార బలి మాంసమును (యాజకులు) తిందురు గనుక జనులు మరి అధికముగా పాపము చెయవలెనని వారు కోరుదురు" హోషేయ 4:8. తెలుగు రిఫరెన్సు బైబిలులో చదవండి. ఈ వాక్యం మీ బైబిల్లో అలా లేదులెండి. అయినా ఫుట్‌నోట్‌లో కూడా చూడండి. బైబిలు సొసైటీ వారిలో కూడా సాతాను పనిచేస్తూ ట్రాన్స్‌లేషన్ రూపంలో అర్థాలు మార్చేస్తున్నారు.** అదే విధంగా నేడు పాస్టర్లు ప్రజలను తప్పుదారికి మళ్ళించి దండుకోవడం అలవాటు చేసుకున్నారు. ఇలా ప్రజలు తప్పు దారిలో ఉంటే వాళ్ళకి ఎన్నో కానుకలు, ఎంతో డబ్బు, వస్తాయికదా! క్రిస్మస్ పండుగ పేరున ఎంత దోచుకోవచ్చు? యిలా అర్థంకాని రీతిలో బోధకులు ప్రజలను తప్పుడు సిద్ధాంతాల దారిలో ఉంచి వీళ్ళు భ్రష్టబోధలు చెయ్యడమే గాక విశ్వాసులను భ్రష్టులుగా చేస్తున్నారు. నిజం చెప్పవలసిన బోధకుడే అబద్ధాలను బోధిస్తుంటే **(కంచె చేను మేసేస్తుంటే)** ఈ వ్యవస్థ ఎలా మారగలదు? పొట్టకూటికోసం అన్యాచారాలకు బానిసలై వాటిని ఆచరించడం వలన వాక్యమునకు ఏవిధమైన ప్రాముఖ్యత ఉండదు. వాక్యం నిరర్థకమైపోతుంది మత్తయి 15:9. వ్యర్థారాధన చేస్తూ అబద్ధాలతో జీవిస్తూ పరలోకం ఎలా వెళ్ళగలరు? గనుక క్రొత్త సం॥ము జనవరి1 మనది కాదు. సాతాను గాడి డూప్లికేట్ సంవత్సరం. వాడి డూప్లికేట్ పండుగలకు బైబిలు రిఫరెన్సులు వాడుకోకండి. అది కలిపి చెరపడం అవ్వుతుంది.

వాక్యానికి వ్యతిరేకంగా పండుగలు జరిపించునవి ఆయన సంఘాలు కావు. ఆయన నామంలో సాతాను గాడి సంఘాలు మాత్రమే. యెషయా 4:1 లోని స్త్రీల వంటి సంఘాలు. ఈ ఏడుగురు స్త్రీలు **(వీళ్ళు కన్యకలు కారు, ఆఖరికి బుద్ధిలేని కన్యకలు కూడా కారు)** ఒక్క పురుషుడైన మెస్సీయను పట్టుకొని, ఆయన పేరు చెప్పుకుంటూ వాళ్ళ అన్నము, వాళ్ళ వస్త్రాలు వాళ్ళే సంపాదించుకుంటూ బ్రతికేస్తున్నారు. ఈ స్త్రీలు సంఘాలకు సాదృశ్యంగా ఉన్నారు. పేరుకి క్రైస్తవ సంఘాలే గాని అందులో ఆయన లేడు, ఆయన బోధ లేదు, ఆయన అధికారం లేదు, ఆయన యాజకులు లేరు, ఆయన వాక్యం అంతకన్నా లేదు అంతా డూప్లికేట్. యరోబాము దేవాలయములవలె (1రాజులు 12:25–33) ఈ మిషను సంఘాలు ఉన్నాయి. అన్నీ మిషనులోనే దొరికేస్తున్నాయి. అటాచడ్ బాత్ రూమ్ వలె అటాచడ్ నరకం కూడ ఈ మిషనులన్నింటికీ అమర్చబడి ఉంది. ఇది ఎవరికి కనిపిస్తుంది? ఆయన ఉగ్రత దినమందు సంస్థానాధిపతులను, సంస్థలో పని చేస్తున్న కూలి బోధకులను, సంస్థ బోధల ద్వారా మోసపోయిన విశ్వాసులను అగ్నిగుండంలోకి త్రోసేస్తాడు. అందుకే అబద్ధాలనుండి బయటకు రండి. ఆరని అగ్నికి ఆహుతైపోకముందే సత్యాన్ని వెంబడించండి. బైబిల్లోని పండుగలను వెదికి వెంటాడండి. అబద్ధ బోధకుల బారి నుండి వెడలి రండి.

**డిశెంబరు 31 వాచ్‌నైట్ సర్వీస్‌కు మరియు జనవరి1 క్రొత్త సంవత్సర ఆరాధనకు మిమ్మును పిలుచు బోధకులను ముందుగా అది ఎలా వాక్య సమ్మతమో ఋజువు పర్చమని నిలదీసి అడగండి. బెరయ సమాజము (అపో॥ 17:11) వారి వలె లేఖనములను పరిశోధించుచూ మిమ్మును ఏ బోధకులూ మోసపర్చకుండా చూచుకొనండి.**

***Printed, Published and Owned by*** Issac E. Kusuma ***and Printed at*** Anu offest Printing Works Palakole - 534 260, W.G.Dt., ***and Published at*** Malikipuram ***Editor*** Issac E. Kusuma ©. Copy. All Rights reserved.